ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షాఅభియాన్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి కార్యవర్తనలు

ప్రస్తుతం : డా.డి.కోదండరామి రెడ్డి,యం.యస్.సి,(అగ్రి).పి.హెచ్.డి.

ఆర్.సి.నెం.673 / ఎ3 / యస్.యస్.ఏ/2011 తేది: 12-09-2014

విషయము: - సర్వశిక్షాఅభియాన్, యస్.పి.యస్ నెల్లూరు - స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో ప్రాధమిక మరియు ప్రాధమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణా - గురించి.

సూచిక: - 1.రాష్ట్ర పథక సంచాలకులు, సర్వశిక్షా అభియాన్, ఎ.పి.హైదరాబాద్ వారి ఉత్తర్వుల ఆర్.సి నెం.23/**SSA/A3/2014, Dated: 01.08.2014 & 23.08.2014.**

**2. జిల్లా విద్యాశాఖాధికారిణి, యస్.పి.యస్ నెల్లూరు వారి నోటు ఆమోదపు ఉత్తర్వులు తేది.08-09-2014**

******

రాష్ట్ర పథక సంచాలకులు, సర్వశిక్షా అభియాన్, ఎ.పి.హైదరాబాద్ వారి ఉత్తర్వుల ననుసరించి జిల్లా యందలి ప్రభుత్వ , ఎయిడెడ్ ప్రాధమిక మరియు ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల యందు 1 నుండి 8 తరగతులు బోధించుచున్న ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో శిక్షణ ఇవ్వవలసినదిగా ఆదేశించియున్నారు. కాంప్లెక్స్ సమావేశంల సక్రమ నిర్వహణకు తేది.13.9.2014 న సాయంత్రం 3.00 గంటలకు యమ్.ఆర్.జిలు(Primary & Upper Primary), సి.ఆర్.పిలు, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్, అసిస్టెంట్ సెక్రటరీలతో మండల విద్యాశాఖాధికారులు సంబంధిత యమ్.ఆర్.సిల యందు ప్రణాళిక సమావేశము నిర్వహించవలయును. కావున జిల్లా యందలి మండల విద్యాశాఖాధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు క్రింది సూచనలు జారీ జేయడమైనది.

## ( A ) ప్రాధమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్‌ల నిర్వహణకు సూచనలు

1. మండలము నందలి అన్ని ప్రాధమిక స్థాయి కాంప్లెక్స్ ల యందు తప్పని సరిగా కాంప్లెక్స్ స్థాయి ప్రాధమిక ఉపాధ్యాయుల శిక్షణ నిర్వహించవలయును.
2. మండలం నందలి ప్రక్క ప్రక్కన గల రెండు కాంప్లెక్స్ లు యందలి ఉపాధ్యాయులను కలిపి వారిలో తెలుగు, ఆంగ్లము బోధించు వారిని ఒక కాంప్లెక్స్ నకు, గణితం, **EVS** బోధించు వారినిరెండవ కాంప్లెక్స్ నకు హాజరగునట్లు చూసి, వేర్వేరు రోజులలో రెండు కాంప్లెక్స్‌లను నిర్వహించవలయును.
3. మండలం నందు గల కాంప్లెక్స్ సంఖ్య సరి సంఖ్యలో యున్న యెడల సగం కాంప్లెక్స్‌ల యందు తెలుగు ఆంగ్లము బోధించు ఉపాధ్యాయులకు మిగిలిన సగం కాంప్లెక్స్ యందు గణితం, **EVS** బోదించు ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశంలు నిర్వహించవలయును.
4. మండలం నందు గల కాంప్లెక్స్ సంఖ్య బేసి సంఖ్యలో యున్న యెడల అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు గల కాంప్లెక్స్ నందు మాత్రము ఒక రోజు తెలుగు, ఆంగ్లము బోధించు ఉపాధ్యాయులకు రెండవ రోజు గణితము మరియు **EVS** బోధించు ఉపాధ్యాయులకు

శిక్షణ నిర్వహించవలయును. మిగిలిన కాంప్లెక్స్‌ల యందు పైన తెలియజేసిన విధముగా నిర్వహించవలయును.

5. ఉపాధ్యాయులందరూ కాంపెక్స్ సమావేశంలకు తప్పని సరిగా హాజరగునట్లు చూడవలయును( Exemption will be given on medical grounds only).

6. ఉపాధ్యాయులు ఒక రోజు మాత్రమే కాంప్లెక్స్ సమావేశంనకు హాజరుకావలయును.

7. ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు సాయంత్రం 3.00 నుండి 5.00 గంటల వరకు హాజరగునట్లు చూడవలయును.

8. కాంప్లెక్స్ సమావేశంల సక్రమ నిర్వహణకు, మండలం నందు ఎంపిక చేసిన మండల రిసోర్సు గ్రూప్ సభ్యుల భాద్యత వహించవలయును.

9. కాంప్లెక్స్ సమావేశం నందు క్రింద సూచించిన అజెండా ప్రకారము నిర్వహించవలయును.

| Time | Agenda Items |
|---|---|
| 9 AM to 9.10 AM | Prayer |
| 9.10 AM to 10.00AM | Guest lecture on Child Psychology and child Rights |
| 10.00AM to 12.00 PM | Detailed review on the following items ( Advise the teachers based on the monitoring)<br>1.Review on coverage of syllabus in Telugu,English / Maths, EVS.<br>2.Conduct of Formative 1 & 2<br>3.Performance of the teachers and children.<br>4.Preparation of Lesson Plans.<br>5.Preparation and usage of TLM |
| 12.00 AN to 1.00 PM | Discussion on difficult concepts |
| 1.00 PM to .2.00 PM | Lunch Break |
| 2.00 PM to 3.00 PM | Discussions and Suggestions on Summative -1 Model Papers in all the subjects. Telugu/ English OR Maths / EVS (Local Dialects & languages |
| 3.00PM to 3.15PM | Tea Break |
| 3.15PM to 4.15 PM | 1.Discussion on implementation of PINDICS<br>2.Communicate the New SSA Guidelines.<br>3.Discussion on CCE |
| 4.15 PM to 5.00PM | Dissemination of best practices |
| 5.00PM to 5.05 PM | Disburse |

10.యం.ఆర్.జి., అసిస్టెంట్ సెక్రటరీ, సి.ఆర్.పి.లు రిసోర్స్ పర్సలుగా వ్యవహరించవలయును.

11. తేది.15-09-2014 నుండి 18-09-2014 ల మధ్య మండలము నందలి అన్ని కాంప్లెక్స్ ల సమావేశములు పూర్తి అగునట్లు చూడవలెను.

12. ప్రతి రోజు 2 లేక 3 కాంప్లెక్స్‌ల యందు (నెల్లూరు, కావలి మినహా ) సమావేశములు నిర్వహించవలెను.

13.ఉపాధ్యాయులందరికి వారు బోధించు విషయము ఆదారముగా, వారు హాజరుకావలసిన కాంప్లెక్స్‌ల వివరములు, తేదిలను ముందుగా తెలియజేయవలయును.

14. కాంప్లెక్స్ సమావేశములకు హాజరగు ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ.100/- (సి.ఏ క్రింద రూ.30, మధ్యాహ్న బోజనము క్రింద రూ.40/- తాత్కాలిక **TLM**, స్టేషనరి క్రింద రూ 10/-, **Standard TLM** కొనుగోలు నిమిత్తము రూ.20/- )చొప్పున కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పేరున నిధులు విడుదల చేయవలసివున్నది.

15. కాంప్లెక్స్ వారీగా హాజరైన ఉపాద్యాయుల వివరములను మండల విద్యాశాఖాధికారులు క్రింది ప్రొపార్మా నందు పొందుపరచి, హార్డ్ కాపీని ఏ.యమ్.ఓ, యస్.యస్.ఏ. నెల్లూరు వారికి అందజేయవలయును.తదుపరి కాంప్లెక్స్ సమావేశము జరపబడు సందర్భములో మండల విద్యాశాఖాధికారులు అందజేసిన వివరముల కనుగుణంగా సంబంధిత కాంప్లెక్స్‌ప్రధానోపాధ్యాయుల పేరున నిధులు విడుదల చేయబడును.

| S.No | Name of the Mandal | UDISE Code of the Complex | Name of the Complex | Subject allotted | No.of teachers allotted | No.of teachers present | Bank Account No. | RTGs code | Bank Address |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

16. జిల్లా ప్రాజెక్టు కార్యాలయము నుండి మెయిల్ ద్వారా **Summative -1** ప్రశ్నా పత్రములు యమ్.ఆర్.సిలకు పంపబడినవి. వాటి సాఫ్ట్ కాపీలను ప్రతి కాంప్లెక్స్‌నకు సిడి ద్వారా అందజేయవలయును. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంబంధిత ప్రశ్నాపత్రములు ఒక ప్రింట్ తీసి కాంప్లెక్స్ సమావేశము జరుగు సందర్భములో ఉపాధ్యాయులకు అందజేయవలయును. ఆయా ప్రశ్నాపత్రములలో స్థానిక అవసరములకనుగుణంగా మార్పు చేసుకొనవలయును.

## ( B) ప్రాధమికోన్నత స్థాయి స్కూల్ కాంప్లెక్స్ ల నిర్వహణకు సూచనలు

1. ప్రాధమికోన్నతస్థాయి లో గణిత మరియు సామాన్య శాస్త్రముల ఉపాధ్యాయుల కొరకు మండలము నందలి 2 కాంప్లెక్స్‌లను (మండల కేంద్రము/ మండల కేంద్రము నకు దగ్గరలో ) మండల విద్యాశాఖాధికారి సబ్జెక్టు కాంప్లెక్స్‌ల నిర్వహణ కొరకు ఎంపిక చేయవలయును.నెల్లూరు మండల విద్యాశాఖాధికారి రూరల్ ఉపాధ్యాయుల కొరకు 2 , అర్బన్ ఉపాధ్యాయుల కొరకు 2 మొత్తము 4 కాంప్లెక్స్‌లను ఎంపిక చేయవలయును.

2.ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల యందు పనిచేయుచున్న 6,7 మరియు 8 తరగతులు బోధించు గణిత ఉపాధ్యాయులకు తేది 22-09-2014 మరియు సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులకు తేది 23-09-2014న ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశము నిర్వహించవలయును.

3.21-08-2014న టెలికాన్ఫరెన్స్‌నకు హాజరైన గణిత మరియు సైన్సు యమ.ఆర్.జిలు రిసోర్సు పర్సన్లుగా వ్యవహరించవలయును. క్రింద సూచించిన అజెండా ప్రకారము కాంప్లెక్స్ సమావేశములు నిర్వహించవలయును.

| Time | Agenda Items |
|---|---|
| 9 AM to 9.10 AM | Prayer |
| 9.10 AM to 10.00AM | Guest lecture on Child Psychology and child Rights |
| 10.00AM to 12.00 PM | Detailed review on the following items<br>1.Review on coverage of syllabus in Maths / Science<br>2.Conduct of Formative 1 & 2 in CCE Mode<br>3.Performance of the teachers and children.<br>4.Preparation of Lesson Plans. |
| 12.00 AN to 1.00 PM | Discussion on difficult concepts |
| 1.00 PM to .2.00 PM | Lunch Break |
| 2.00 PM to 3.00 PM | Discussions and Suggestions on Summative -1 Model Papers in all the subjects. Telugu/ English OR Maths / EVS (Local Dialects & languages |
| 3.00PM to 3.15PM | Tea Break |
| 3.15PM to 4.15 PM | Preparation of TLM, Discussion on projects and CCE Mode Evalution. |
| 4.15 PM to 5.00PM | Dissemination of best practices |
| 5.00PM to 5.05 PM | Disburse |

సబ్జెక్టు వారీగా కాంప్లెక్స్ సమావేశములకు హాజరైన ఉపాధ్యాయుల వివరములు పైన సూచించిన ప్రొఫార్మా నందు మండల విద్యాశాఖాధికారులు **AMO, SSA,SPS Nellore** వారికి అందజేసిన పిదప పైన పేర్కొనబడిన విధముగా ఉపాధ్యాయునికి రూ.100- చొప్పున తదుపరి కాంప్లెక్స్ సమావేశము నిర్వహణ సమయములో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పేరున నిధులు విడుదల చేయబడును.

కావున జిల్లా యందలి అందరి మండల విద్యా విద్యాశాఖాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పై సూచనల కనుగుణంగా కాంప్లెక్స్ సమావేశములను నిర్వహించవలసినదిగా కోరడమైనది.

ప్రాజెక్టు అధికారి

సర్వశిక్షాఅభియాన్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

12/09/2014 12/9/14

Copy to
The School Complex Headmaster through the Mandal Educational Officer
The Mandal Educational Officer for necessary action.
The Dy.E.Os Kavali, Nellore and Gudur for information.
The District Educational Officer for kind information.